# ప్రసన్నభారతి

## ప్రత్యేక సంచిక

2వ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సు - పెనుగొండ

ఎస్.వి.కె.పి. & డా॥ కె.ఎస్. రాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, తెలుగు సంపద సంయుక్త నిర్వహణ

ఏప్రియల్ 2024 సంపుటి : 31 సంచిక : 1



"సరస్వతీ శ్రుతి మహతీ మహీయ తామ్"

Journal listed by UGC Care

# ప్రసన్నభారతి

**Listed by UGC Care**

ఉత్తమసాహిత్య సాంస్కృతిక (త్రైమాస) పత్రిక

వ్యవస్థాపక సంపాదకులు : శ్రీ కొండేపూడి సుబ్బారావుగారు

ఏప్రియల్ - 2024 / సంపుటి: 31 / సంచిక: 1

ముఖచిత్రం : శ్రీసరస్వతీదేవి, చిత్రకారుడు : కీ॥శే॥ శ్రీబాలి గారు



## ప్రసన్నభారతి ట్రస్ట్ బోర్డు సభ్యులు

అధ్యక్షులు : శ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, ఉపాధ్యక్షుల : శ్రీ అదూరి భీమారావు, కార్యదర్శి : శ్రీ కె. సర్వేశ్వర ప్రసాద్, సభ్యులు : శ్రీ కొత్తపల్లి సత్యనారాయణ, శ్రీ మంగు శివరామ ప్రసాద్, శ్రీమతి అదూరి విద్యావతి, శ్రీ దుర్వాసుల భాస్కరమూర్తి

## ప్రసన్నభారతి సంపాదకవర్గం

సంపాదకుడు : శ్రీ కె. సర్వేశ్వర ప్రసాద్, సభ్యులు : శ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీమతి కోలవెన్ను మలయవాసిని, శ్రీ దామెర వెంకట సూర్యారావు, శ్రీ బులుసు వెంకటేశ్వర్లు,


### చందా రేట్లు

| | | దేశంలో | విదేశాలలో |
|---|---|---|---|
| విడి ప్రతి | రూ॥ | 20-00 | $ 2 |
| సంవత్సరం చందా | రూ॥ | 200-00 | $ 25 |
| శాశ్వత సభ్యత్వము | రూ॥ | 4000-00 | $ 125 |

### ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| అట్ట వెనుక పేజి | రూ॥ | 12,000/- |
| అట్ట లోపలి పేజి | రూ॥ | 10,000/- |
| పత్రిక లోపలి పేజి | రూ॥ | 5,000/- |
| ఒక సంచిక ముద్రణకు సహాయం | రూ॥ | 15,000/- |


ప్రచురణ

ప్రసన్నభారతి సాహిత్య విద్యా సాంస్కృతిక సేవాట్రస్టు

47-10-5, ద్వారకానగరు, విశాఖపట్నం - 530 016

దూరవాణి : 0891-2746531 : 9866174993

Email: prasannabharathi.vsp@gmail.com


## చందాదారులకు విజ్ఞప్తి

1) పత్రికలను మీకు పంపేటప్పుడు మీ చిరునామాను మేము తప్పుగా వ్రాస్తున్నట్లయితే వెంటనే తెలియ జేయండి.

2) ప్రతి చందాదారునకు ఒక క్రమసంఖ్యను నిర్దేశిస్తున్నాము. పేరులో మొదటి అక్షరంతో ఈ సంఖ్య మొదల వుతుంది. ఈ సంఖ్యమారదు. ఈ సంఖ్య తరువాత వెను వెంటనే చందా ఎప్పటి వరకు ఉందో తెలియజేస్తున్నాము.

ఉదా : జి.సూర్యనారాయణగారికి 2020 జూలైవరకు చందా ఉన్నట్లయితే అడ్రసుతో పాటు G 21 July 2020 అని సూచిస్తున్నాము దీన్ని గమనించి మీ గడువు అయి పోయిన వెంటనే చందా పునరుద్ధరించండి.

3) తమ చందాను చెక్కుద్వారాగాని, డ్రాఫ్టుద్వారాగాని, మనీయార్డర్ ద్వారాగాని పంపవచ్చు.

4) బ్యాంకు ద్వారా నేరుగా 'ప్రసన్నభారతి' ఖాతాలోకి పంపగోరేవారు గమనించవలసిన వివరములు :

ఖాతాపేరు : Prasanna Bharathi L.E.C.S. Trust

సేవింగ్స్ బ్యాంక్ ఖాతాసంఖ్య : 57003792331

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డైమండ్‌పార్క్ బ్రాంచి

ద్వారకానగర్, విశాఖపట్నం

IFS CODE No : SBIN 0020380

గమనిక : మనియార్డరు ద్వారాగాని, బ్యాంకులో నేరుగా గాని చందాలు పంపినవారు దయచేసి 9866174993 నెంబరుకు తప్పకుండా రిఫరెన్స్ నెంబరుతో ఎస్.ఎం.ఎస్. పంపండి.

## రచయితలకు విజ్ఞప్తి

1) రచనలు మీ సొంతమని, ఇంతవరకు ఎక్కడా ప్రచురింపబడలేదని, రచనలోని అభిప్రాయాలకు మీరే బాధ్యత వహిస్తున్నట్లు హామీ పత్రం పంపించండి. మీ రచనలను స్పష్టమైన దస్తూరితో పేజీకి ఒకవైపున మాత్రమే వ్రాసి పంపండి.

2) మీ పూర్తి చిరునామా, డోర్ నెం. వీధి పేరు, పేట పేరు, పిన్‌కోడ్ మరియు సెల్ నెంబరు తెలియపర్చండి.

3) రచయితలందరూ ప్రసన్నభారతి పత్రికకు చందా దారులుగా చేరుతారని ఆశిస్తున్నాము.

4) పరిశోధక విద్యార్థులు సంప్రదాయ సాహిత్యానికి సంబంధించిన వ్యాసాలను మాత్రమే పంపాలి.

5) ఛందోవ్యాకరణ దోషాలు లేకుండా చూడండి. డిటిపి చేయబడిన ప్రతులను సరిచూసుకొని పంపండి.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | | 1 |
| కవ్వపేశృతి | సంపాదకీయం | 2-4 |
| అంతర్జాతీయ తెలుగు భాష సదస్సు (నివేదిక) | కె.వి.ఎన్.డి. వరప్రసాద్ | 7-8 |
| "ఆంధ్రం - తెలుగు" పదాల పుట్టు పుర్వోత్తరాలు | తురంగి విశ్వనాథము | 9-12 |
| తెలుగుభాష - పరిశోధనల తులనాత్మక పరిశీలన | నరసింహన్ ఆచార్యులు, జి. విజయకుమారి | 13-15 |
| మాతృభాష పరిరక్షణ - మనందరి బాధ్యత | ఎం. భీమయ్య | 16-18 |
| దిద్దుబాట్లు | పి. అన్నవరం సత్యనారాయణ | 19 |
| తెలుగుజాతి, సంప్రదాయము-ప్రశస్తి | రామడుగు వెంకటేశ్వరశర్మ | 20-23 |
| అంతర్జాల పత్రికలు - సాహిత్య సేవ | డెక్కపాటి పోసమ్మ | 24-26 |
| తెలుగులో అనువాద వ్యవస్థ | కొటిదల పురుషోత్తం | 27-29 |
| తెలుగు సాహిత్యంలో శతకం - విశిష్టత | అప్పన్న ఇనపకుర్తి | 30-33 |
| 'పాతికేళ్ల కథా సాహిత్యం' : వృత్తి జీవన చిత్రణ | తలారి హరీష్‌కుమార్ | 34-37 |
| ఇంటర్నెట్ వినియోగం - పురోభివృద్ధికి సంకేతం | ఆర్. విజయకుమారి | 38-40 |
| మాతృభాష-విద్యాబోధన-ప్రాముఖ్యత | భూక్య జ్యోతి | 41-44 |
| పరిపాలనా భాషగా తెలుగు అమలులో-సమస్యలు | పప్పుల వెంకటరమణ | 45-46 |
| తెలుగు భాషా పరివ్యాప్తికి కార్యాచరణ | కె. సురేష్‌బాబు | 47-51 |
| భాస్కర రామాయణం - పరిశోధన దృక్పథం | తాడేపల్లి వీరలక్ష్మి | 52-55 |
| అంతర్జాలంలో తెలుగు భాషా బోధన | ఉడుము ఝాన్సీ | 56-57 |
| అంతర్జాల తెలుగు పత్రికల పాత్ర | బూర్గుల స్వరూప | 58-62 |
| తెలుగు బోధన భాష-పాలన భాష | మామిడి లింగయ్య | 63-67 |
| తెలుగు భాషా వ్యాప్తికి కృషి చేసిన ఉద్యమాలు | అమృత జ్యోత్స్న | 68-69 |
| బోధనాభాషగా తెలుగుభాషాభివృద్ధి | రాపోలు శ్రీనివాస్ | 70-73 |
| తెలుగు అనువాదం - విశ్లేషణ | రాచపాళెం పురంధీశ్వరి | 74-76 |
| మాతృ భాషా పరిరక్షణ - పత్రికల సాహిత్య సేవ | లక్కరాజు అర్జునరావు, | 77-79 |
| మాతృభాషలో విద్యాబోధన - సామాజిక అభివృద్ధి | ఎన్. విద్యాప్రవీణ | 80-81 |
| ఆదరణీయం - అనువాద సాహిత్యం | వై.వి.సిహెచ్. లీలాపద్మజ | 82-84 |
| మాతృభాషలో విద్యాబోధన - విశిష్టత | పి. నీరజ, | 85 |
| తెలుగు భాష పరిరక్షణ చర్యలు | ఎమ్.ఎన్.వి. సూర్యకుమారి | 86-87 |
| పత్రికా రచన పుట్టుపూర్వోత్తరాలు | అద్దంకి ప్రజాపతి | 88-89 |
| తెలుగు బోధన విధానంలో పద్యం | పలివెల చిరంజీవిరావు | 90-91 |
| తెలుగులో సాంకేతికత ప్రాథమిక అంశాలు | జాడ రాజేశ్వరరావు | 92 |
| తల్లిభాష తెలుగును ఇకనైనా తలకెత్తుకుందాం | విల్లూరి అప్పల సత్యనారాయణ | 93-97 |
| తెలుగులో సాహిత్య నిషేధ సంప్రదాయం | టి. జాన్‌కిరణ్‌బాబు | 98-106 |
| జాతీయ విద్యా విధానం 2020 | ఢిల్లీశ్వరరావు సనపల | 107-108 |
| తెలుగుభాష ఆధునీకరణ | కె.వి. సుబ్బారావు | 109-112 |
| వస్తూత్పత్తి - మాతృభాష ప్రాధాన్యం | పి.ఎ. నాయుడు | 113 |
| మాతృభాషలో విద్యాబోధన | మఠపతి మాంతయ్య | 114-117 |
| మాతృభాషలో విద్యాబోధన | వి. గోపాల్ | 118-121 |
| ద్విభాషా వ్యవహారం... తాండూరి మండలం | మరాటి నర్సింహులు | 122-123 |
| తెలుగు ఉపాధ్యాయుల పాత్ర | సునీత ఉండవల్లి, డి. యువశ్రీ | 124-128 |
| ప్రపంచంలో వివిధ మాతృభాష విధానాలు | శీలం శ్రీనివాసరావు | |

# తల్లిభాష తెలుగును ఇకనైనా తలకెత్తుకుందాం

- విల్లూరి అప్పల సత్యనారాయణ, 92472 31382

ప్రస్తుతం ప్రపంచంలో 7,105 భాషలున్నాయి. వీటిలో 2,956 భాషలు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. అంటే అవి త్వరలో అంతరించడానికి ఎక్కువగా అవకాశాలున్నాయి అని యునెస్కో చెబుతోంది. మన భారతదేశంలో గడిచిన 60 సం॥లలో 230 భాషలు అంతరించిపోయాయి. ఇలా అంతరించబోయే భాషలలో తెలుగు భాష కూడా ఉందని యునెస్కో నివేదిక (యునెస్కో అట్లాస్ ఆఫ్ ది వరల్డ్స్ లాంగ్వేజస్ ఇన్ డేంజర్) ఒక నివేదికలో తెలియజేసింది. ఈ నివేదిక తెలుగుభాషకు శరాఘాతం వంటిదని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**భాషలు ఎలా అంతరిస్తాయి :** ఒక భాషను మాట్లాడే ప్రజానీకంలో 30 శాతం మందికి ఆ భాష చదవడం, రాయడం రాకపోతే ఆ భాష కాలక్రమంలో అంతరిస్తుందని యునెస్కో (యునెస్కో అట్లాస్ ఆఫ్ ది వరల్డ్స్ లాంగ్వేజస్ ఇన్ డేంజర్) నివేదిక తెలియజేసింది.

ఇటీవల జరిగిన రెండు విషయాలు మాతృభాష మాధ్యమాన్ని గొప్పతనాన్ని నిరూపించాయి. అందులో మొదటి విషయం. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం 2002 నుంచి 2011 వరకూ సుదీర్ఘకాలం తెలుగు రాష్ట్రాలలోని 20 మండలాల్లో 233 బడుల్లో 915 మంది విద్యార్థులపై దశలవారీగా చేసిన సర్వే ఫలితాలు. దీని ప్రకారం భిన్న ప్రాంతాలలో భిన్న సామాజిక అంశాలు, భిన్న కోణాలలో నిర్వహించిన ఈ సర్వే ప్రకారం ఆంగ్లమాధ్యం పాఠశాల విద్యార్థులకంటే తెలుగు మాధ్య పాఠశాల విద్యార్థులు మెరుగ్గా రాణిస్తున్నారు.

రెండవ విషయం అమెరికాలోని ఆరిగన్ రాష్ట్రంలోని ఉడ్‌బర్న్ నగరంలో హెరిటేజ్ ప్రాథమిక పాఠశాల అమలు చేస్తున్న ద్విభాషా విద్యావిధానం. ఈ నగరంలో స్పానిష్, రష్యన్ మాతృభాషలుగా కలిగిన ప్రజలు ఎక్కువమంది పాఠశాలల్లో చదువు ఆంగ్ల మాధ్యమం కావడం వలన చదువులో వెనుబడి ఉండేవారు. దీనికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాధికారులు ఆలోచించి ద్విభాషా విద్యావిధానాన్ని ఇక్కడ ప్రవేశపెట్టారు. ఈ విధానంలో మొదట మాతృభాషలోనే బోధన సాగించారు. పాఠ్య పుస్తకాలు కూడా రెండు భాషల్లోనూ తయారుచేసారు. దీని కోసం మాతృభాషతోపాటు ఆంగ్లం మీద కూడా పట్టున్న ఉపాధ్యాయులను నియమించారు. క్రమంగా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచే పాఠశాల్లో చేరడమే కాక ఉన్నత విద్యలో సైతం చక్కని ప్రతిభను కనబరిచారు.

ఈ రెండు విషయాల సారాంశాలను తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ఇంకా ప్రజలందరం గుర్తిద్దాం. తల్లిభాష తెలుగును ఇకకైనా తలకెత్తుకుందాం. ప్రాథమిక స్థాయి విద్యా బోధన తెలుగు మాధ్యమంలో చేద్దాం. ఒకవేళ తల్లిదండ్రులు అలా అంగీకరించని పక్షంలో రెండింటినీ సమన్వయం చేసే పై పద్ధతిలోనైనా మాతృభాషా మాధ్యమంలో (తెలుగు) బోధన ఆరంభించి ఆపై ద్విభాషా మాధ్యమంగా (ప్రాథమికోన్నత) (ఉన్నత) విద్యార్థులకు బోధననందిద్దాం. వీనులకు విందు కలిగించే... భాష తెలుగు యొక్క మాధుర్యాన్ని మనందరం అనుభవిద్దాం, భవిష్యత్ తరాలకు అందిద్దాం.

**విల్లూరి అప్పల సత్యనారాయణ**
ఆంధ్రోపన్యాసకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సీపట్నం,
అనకాపల్లి జిల్లా.